సూపర్ జీఎస్టీ...సూపర్ సేవింగ్స్ పోస్టర్లు ఆవిష్కరించిన కలెక్టర్

విశాలాంధ్ర - నెల్లూరు : సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ వలన రవాణా రంగంలో కలిగే ప్రయోజనాలను తెలిపే పోస్టర్లను, బ్యానర్‌ను కలెక్టర్ హిమాన్షు శుక్ల ఆవిష్కరించారు. గురువారం తిక్కన ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో ఈ పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. జీఎస్టీ తగ్గింపు వలన ధరలు తగ్గిన బైక్‌లు, కార్ల వివరాలను రవాణాశాఖ ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. సుమారు పదివేల నుంచి లక్ష రూపాయలకు పైగా ధరలు తగ్గినట్లు రవాణా శాఖ అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో జీఎస్టీ కమిషనర్ కిరణ్‌కుమార్, రవాణాశాఖ డిప్యూటీ కమిషనర్ చందర్, ఆర్టీవో ఎండి మథాని, ఎంవిఐ మహమ్మద్ రఫీ పాల్గొన్నారు.

విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

శుక్రవారం 17, అక్టోబర్ -2025 4 పేజీలు

మునిసిపల్ కార్మికుల సమ్మె నోటీసు

విశాలాంధ్ర-కావలి : కావలి నవంబర్ 3వ తేదీ కావలి మున్సిపల్ కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కావలి మున్సిపల్ కమిషనర్‌కు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 12వ పిఆర్సి ని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించి మధ్యంతర భృతి 30% ఇవ్వాలి గత రెండు సంవత్సరాలుగా విధుల్లో మరణించిన, రిటైర్ కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులను ఔట్సోర్సింగ్ విధానంలో విధుల్లోకి తీసుకోవాలని డైలీ వేస్ కార్మికులను ఔట్సోర్సింగ్ లో తీసుకోవాలని పర్మినెంట్ కార్మికుల పెండింగ్ బకాయిలను సత్వరమే విడుదల చేయాలన్నారు. మున్సిపల్ ఔట్సోర్సింగ్ పారిశుద్ధ్య ఇంజనీరింగ్ కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగుల వలె 60 సంవత్సరాల నుండి 62 సంవత్సరాలకు పదవీ విరమణ వయసు పొడిగించాలి. మున్సిపల్ కార్మికులకు ఇల్లు ఇళ్ల స్థలాలు కేటాయించి మున్సిపల్ కాలనీలో నిర్మించాలని డైలీ వేజ్ కార్మికులకు పెండింగ్ జీతాలు ఇవ్వాలన్నారు. మరణించిన కార్మికులకు పెండింగ్లో ఉన్న ఎక్స్ గ్రేషియో వెంటనే ఇవ్వాలని డైలీ వేజ్ కార్మికులకు జిల్లా కలెక్టర్ జీవో ప్రకారం వేతనాలు పెంచాలని పట్టణ జనాభాకు తగ్గట్టు కార్మికులను పెంచాలని కోరారు. ఔట్సోర్సింగ్ పర్మినెంట్ కార్మికులకు బకాయిలు పెండింగ్‌లోని రక్షణ పరికరాలు సబ్బులు, కొబ్బరినూనె, యూనిఫారం కుట్టుకూలీ, చెప్పులు ఇవ్వాలన్నారు. నాటి ప్రభుత్వంతో జరిగిన మున్సిపల్ సమ్మె విరమణ ఒప్పందంలో వర్క్ ఆఫ్ నేచర్‌ను బట్టి ప్రస్తుతం పనిచేస్తున్న ఇంజనీరింగ్ ఆఫీస్ సిబ్బంది స్కూల్ స్వీపర్సు వారికి వేతనాలు పెంచి చెల్లింపులు చేపట్టాలి. ఈ కార్యక్రమానికి మున్సిపల్ అధ్యక్షుడు ఎండ్లూరి ఆదినారాయణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లె అంకయ్య సిపిఐ నాయకులు దమ్ము దర్గా బాబు తదితరులు పాల్గొన్నారు.

మండలంలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు.. పట్టించుకోని అధికారులు.!

విశాలాంధ్ర-లింగసముద్రం :లింగసముద్రం మండలంలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నడుస్తున్నాయి. 16 గ్రామ పంచాయతీల్లో గల్లీకి ఒకటి, రెండు బెల్ట్ షాపులు చెప్పున ఉన్నాయి. గ్రామాల్లో మద్యం విక్రయాలు అధికంగా జరగడంతో మందు బాబులకు అడ్డాగా మారాయి. ఉదయం నుండి రాత్రి వరకు మద్యం అమ్మకాలు జోరుగా సాగడంతో బెల్ట్ షాపుల్లో మద్యం ఏరులై పారుతుంది. బెల్ట్ షాప్‌లు లేవని అధికారులు చెబుతున్నా అది లెక్కల వరకే పరిమితం అవుతున్నాయి. నూతనంగా ఎక్సైజ్ శాఖ మద్యం పాలసీని తీసుకువచ్చి ఎంఆర్‌పి ధరకే విక్రయించేలా, కల్తీ మద్యం అరికట్టేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెబుతున్నా క్షేత్ర స్థాయిలో ఆ పరిస్థితి లేదు. దీంతో బెల్ట్ షాపు నిర్వాహకులకు హద్దు లేకుండాపోతుంది. ఫలితంగా వారి వ్యాపారం మూడు క్వార్టర్లు.. ఆరు బీర్లుగా కొనసాగుతోంది. ఎనీ టైమ్ మద్యం గ్రామాల్లో అనాధికారకంగా ఏర్పాటు చేసుకున్న బెల్ట్ షాపులు అర్ధరాత్రి వరకు అందుబాటులో ఉంటున్నాయి. గ్రామాల్లో కూలీ పనులు చేసుకునే నిరుపేదలు బెల్ట్ షాపులకు అలవాటుపడి కనీసం కూలి పనులకు పోకుండా నిత్యం మద్యం మత్తులో ఉంటున్నారు. మండలంలో ఉన్న మద్యం షాపుల నుండి మద్యం కొనుగోలు చేసి గ్రామాలకు తీసుకొని వెళ్ళి ఒక మద్యం బాటల్ పై ఎమ్మార్పీ

కంటే రూ.50 అదనంగా వసూళ్లు చేస్తున్నారు. గల్లీకి ఒక బెల్ట్ షాప్ ఉండడంతో మహిళలు భయాందోళనకు గురవుతున్నారు.తక్షణమే అధికారులు స్పందించి బెల్ట్ షాపులు నియంత్రించాలని మహిళలు కోరుతున్నారు. అదే విధముగా మండలంలో ఏర్పాటు చేసిన వైన్ షాపులు కన్నా గ్రామాలలో ఏర్పాటు చేసిన బెల్ట్ షాపుల హావ నడుస్తుంది అని మహిళలు వాపోతున్నారు.

కల్తీ మద్యం చెక్ కు 'ఏపీ ఎక్సైజ్ సురక్ష' యాప్

విశాలాంధ్ర-కావలి : రాష్ట్ర ప్రభుత్వం మద్యం వినియోగ దారుల కోసం 'ఏపీ ఎక్సైజ్ సురక్ష' అనే నూతన యాప్‌ను అందు బాటులోకి తెచ్చింది అని కొను గోలు చేసిన మద్యం బాటిల్ సురక్షితమైనదా, కాదా అని తెలుసుకోవడానికి ఈ యాప్ ఉపయోగపడుతుందని కావలి ప్రొహిబిషన్ %ఁ% ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఎస్. శ్రీనివాసులు తెలిపారు.ప్లే స్టోర్

నుంచి డౌన్‌లోడ్ చేసుకునే ఈ యాప్ ద్వారా, మద్యం సీసా మూతపై ఉన్న 'హెయిల్' క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి నాణ్యతను తనిఖీ చేయవచ్చు అని అయితే, ఈ సేవ బీరు సీసాలకు వర్తించదని, కేవలం లిక్కర్ బాటిళ్లకు మాత్రమేనని ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు వివరించారు.కావలి పరిధిలోని వినియోగదారులు ఈ యాప్‌ను ఉపయోగించి కల్తీ, అక్రమ మద్యం అమ్మకాలను గుర్తించాలని ఆయన కోరారు.

అనంతసాగరంలో కోటి సంతకాల సేకరణ

విశాలాంధ్ర-కందుకూరు:రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు, మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ కందుకూరు మండలంలోని అనంత సాగరం గ్రామంలో సాయం త్రం మెడికల్ కాలేజీల ప్రైవేటీ

2 లో

2.0 సంస్కరణలతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు - వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

విశాలాంధ్ర- బుచ్చిరెడ్డిపాలెం : జీఎస్టి 2.0 సంస్కరణలతో వస్తు రవాణాలో కీలక పాత్ర పోషించే వాహనాల కొనుగోలు మరియు మెయింటెనెన్స్ కాస్ట్ తగ్గడంతో సరుకుల రవాణా ఖర్చులు తగ్గి నిత్యావసర సరకుల ధరలు ప్రజలకు అందుబాటులోనికి వస్తాయన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలో రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జీఎస్టి అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని వినియోగ వస్తువుల ధరలు పెరగడం మరియు తగ్గడంలో రవాణా రంగం పాత్ర గురించి ఈ సందర్భంగా ఆమె గణాంకాలతో సహా వివరించారు. కేవలం గూడ్స్ ట్రాన్ పోర్ట్ రంగమే కాకుండా బస్సులు, మినీ బస్సుల కొనుగోలు పై గతంలో 28శాతం వున్న జీఎస్టి 18 శాతానికి తగ్గడంతో ప్యాసింజర్ 2.0 సంస్కరణలు లాజిస్టిక్ రంగానికి వరం లాంటివన్నారు జీఎస్టి 2.0 సంస్కరణలతో ట్రాక్టర్ల తగ్గడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. గతంలో ఒక ట్రాక్టర్ కొనే రైతు రెండవ ట్రాక్టర్ కొనేందుకు ఆసక్తి చూపుతున్నారన్నారు.ట్రాన్స్ పోర్ట్ వాహనాల ఇన్సూరెన్స్ పై గతంలో వున్న 18 శాతం జీఎస్టీని 05 శాతానికి తగ్గించడం శుభ పరిణామమన్నారు. అన్ని రకాల వస్తువులపై ధరలు తగ్గించి ప్రజల కొనుగోలు శక్తి పెంచి దేశ ఆర్ధిక వ్యవస్థను బలోపేతం చేసే దిశగా కృషి చేస్తున్న ప్రధానమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వానికి సంపూర్ణ సహకారం అందిస్తున్న సిఎం చంద్రబాబు నాయుడుకి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ధన్యవాదాలు తెలియచేసారు. జీఎస్టీ తగ్గింపుతో ధరలు తగ్గి వ్యాపారస్థులతో పాటు వినియోగదారులు కూడా సంతోషంగా వున్నారన్నారు.వివిధ ప్రభుత్వ శాఖలలో జీఎస్టీ తగ్గింపుతో కలిగే ప్రయోజనాలను అధికారులు ప్రజలకు వివరించాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో గత 22 వ తేదీ నుంచి గ్రామ గ్రామాన అటు వ్యాపారస్థులకు యిటు ప్రజలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి కార్తీక్, బుచ్చి మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, వవ్వేరు బ్యాంక్ ఛైర్మన్ దొడ్ల విజయలక్ష్మి, బుచ్చి అగ్రికల్చర్ కోఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మెన్ ఏటూరి శివరామ కృష్ణా రెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు గుత్తా శ్రీనివాసరావు, క్లస్టర్ ఇంచార్జ్ రామానాయుడు, వైస్ ఛైర్మెన్ పఠాన్ నస్రీన్ ఖాన్, జనసేన నాయకులు చప్పిడి శ్రీనివాసులు రెడ్డి, మాధవరావు, బిజెపి నాయకులు కాసా శ్రీనివాసులతో పాటు బుచ్చి పట్టణ కౌన్సిలర్లు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రవాణా శాఖ ఆధ్వర్యంలో జీఎస్టీ ఉత్సవ్

జీఎస్టీ తగ్గింపు అవగాహన పెంచుకోవాలి :సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

విశాలాంధ్ర -నెల్లూరు : వెంకటాచలం టోల్ ప్లాజా వద్ద ప్రజలకు అవగాహన కల్పిస్తూ స్టాల్స్ ఏర్పాటు చేశారు. వాహనాల ధరలపై జీఎస్టీ తగ్గింపు అవగాహన కల్పించే కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒక్కో వాహనం ధరలో 10 వేలు నుంచి 1.20 లక్షల వరకు ధర తగ్గుతోందని, ప్రజలు అవగాహన పెంచుకోవాలని పిలుపునిచ్చారు.నిత్యావసర వస్తువుల ధరలు సైతం తగ్గాయని, గ్రామ స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించే ప్రయత్నం చేయాలన్నారు. సంబంధిత అధికారులు జీఎస్టీ తగ్గింపు అమలు విషయంలో దుకాణాలు, వ్యాపార సంస్థలపై అధికారుల పర్యవేక్షించాలని అధికా రులకు సూచించారు .

అనంతసాగరంలో కోటి సంతకాల సేకరణ

(మొదటి పేజీ తరువాయి)

కరణను వ్యతి రేకిస్తూ, కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఆ గ్రామంలోని ప్రజలకు మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేస్తే కలిగే నష్టాలను గురించి వివరిస్తూ, మెడికల్ కాలేజీల ప్రైవేటీ కరణను వ్యతిరేకిస్తూ వారి నుంచి సంతకాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఈదర రమేష్ బాబు, జిల్లా పార్టీ జనరల్ సెక్రటరీ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తోకల కొండయ్య, అనంతసాగర్ మండలం వైఎస్ఆర్సిపి నాయకులు గోగినేని రామాంజనేయులు, నెల్లూరు జిల్లా వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా వైస్ ప్రెసిడెంట్ మదన్ మోహన్ రెడ్డి, కందు కూరు మండల వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా ప్రెసిడెంట్ పులిచర్ల పవన్ కుమార్ రెడ్డి, కందుకూరు మండల యూత్ వింగ్ వైస్ ప్రెసిడెంట్ బొల్లి బోయిన వేణుగోపాల్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో కాగితం వ్యర్థాల సేకరణ

విశాలాంధ్ర-కందుకూరు: ప్రకాశం ఇంజినీరింగ్ కళాశా లలో అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఐటీసీ - కాగితం పునర్వినియోగ కార్యక్రమంతో సంయుక్తంగా కాగితం వ్యర్థాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా పాత నోట్‌బుక్లు, వాడిన కాగితాలు, పత్రికలు వంటి కాగితం వ్యర్థాలను సేకరించి పునర్వినియోగానికి పంపించే అవగాహనను విద్యార్థుల్లో కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొని మొత్తం 1500 కిలోల కాగితం వ్యర్థాన్ని సేకరించారు. ఈ సందర్భంగా ఒంగోలు ప్రాంతీయ నిర్వాహకుడు కె. నాగేశ్వరరావు, ఐటీసీ సిబ్బంది, ఏజీఎస్-ఐటీసీ, కోయం బత్తూరు ప్రతినిధులు పాల్గొని విద్యార్థులకు కాగితం పునర్వినియోగం ప్రాధాన్యతను వివరించారు. కరస్పాండెంట్ డాక్టర్ కె. విజయ శ్రీనివాస్ మాట్లాడుతూ “విద్యార్థులు సమాజం పట్ల బాధ్యతతో ముందుకు రావడం చూసి గర్వంగా ఉంది. ఈ తరానికి అబ్దుల్ కలాం విలువలు, ఆలోచనలు మార్గదర్శకం కావాలి. పర్యావరణ పరిరక్షణ కేవలం ఒక కార్యక్రమం కాదు ం అది మనందరి నైతిక కర్తవ్యంగా భావించాలి. ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల ఎల్లప్పుడూ విద్యా నాణ్యతతో పాటు మానవ విలువలకు ప్రాధాన్యతనిస్తూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తుంది. ఈ కళాశాల విద్యార్థులు విద్యలోనూ, సేవా కార్యక్రమాల్లోనూ ప్రతిభ కనబరుస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సామాజిక చైతన్యాన్ని పెంపొందించడమే కాకుండా, సమాజాభివృద్ధికి దోహదం చేస్తాయి,” అని ఆయన అన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ చదలవాడ రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ కార్య క్రమంలో ఉత్సాహంగా పాల్గొనడం సంతోషకరం. కాగితం పునర్వినియోగం ద్వారా వనరులను ఆదా చేయవచ్చు. ప్రతి విద్యార్థి ఇలాంటి చిన్న చర్యల ద్వారా పెద్ద మార్పు తేవచ్చు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సామాజిక బాధ్యతా భావాన్ని పెంపొందిస్తాయి,” అన్నారు. కార్యక్రమంలో ఉప ప్రిన్సిపాల్ వి. హరిబాబు, ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారి పి. యేదుకొండలూ, ఎగ్జామ్స్ కంట్రోలర్ డా. షేక్ దస్తగిరి, విభాగాధిపతులు డా. జి. సురేష్, డాక్టర్ షేక్ సురియా షిహాబ్, డాక్టర్ కె. పవని, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల యన్.ఎస్.ఎస్ పథకం విభాగం ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు.

కావలిలో రవాణా శాఖ సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ర్యాలీ

విశాలాంధ్ర-కావలి : కావలిలో రవాణా శాఖ ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ర్యాలీ నిర్వహించారు స్థానిక బ్రిడ్జి సెంటర్ వద్ద నుండి ఏం బేకరీ ఐకాన్ సెంటర్ వరకు ర్యాలీ కొనసాగింది ఈ ర్యాలీలో డిఎస్పి మున్సిపల్ కమిషనర్ సిటిఓ అధికారి వ్యవసాయ మార్కెటింగ్ చైర్పర్సన్ వాహన లబ్దిదారులు పాల్గొన్నారు. సూపర్ జిఎస్టి వల్ల వాహన వినియోగదారులకు 28% పర్సెంట్ ఉన్న జీఎస్టీని 18% తగ్గించడం జరిగిందన్నారు. దీనివల్ల విని యోగ దారులకు లబ్ధి చేకూరుతుందని ఆర్టీవో అధికారి మురళీధర్ తెలియజేశారు. అలాగే కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన సూపర్ జిఎస్టి పన్ను తగ్గింపు విధానం వల్ల రాష్ట్రమే కాదు దేశం కూడా ఆర్థిక పురోగతి చెందుతుందని ఈ సూపర్ జీఎస్టీ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిటీవో అధికారి ప్రసాదరావు తెలియజేసారు.

జమీన్‌రైతు జీవప్రదాత నెల్లూరు శ్రీరామమూర్తి!

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : జమీన్‌రైతు పత్రిక అంటే నూరేళ్ల తెలుగు పత్రికాలోకం చరిత్ర. 1930లో ప్రారంభమై నేటికి కూడా నిర్విఘ్నంగా నడవడం దాని ప్రత్యేకత. ఈ మధ్యలో ఆంధ్ర రాష్ట్రంలో ఎన్నో పత్రికలు పుట్టాయి.. గిట్టాయి. కానీ జమీన్‌రైతు మాత్రం ఒక్క వారం విరామం లేకుండా వెలువడుతూనే వుంది. 96 ఏళ్లపాటు అవిఘ్నంగా నడిచిన పత్రిక తెలుగు జర్నలిజంలో మరొకటి లేదు. ఈ ఘనమైన చరిత్రకు మూల పురుషుడు నెల్లూరు వెంకట్రామానాయుడు గారైతే, జీవ ప్రదాత నెల్లూరు శ్రీరామమూర్తి పత్రికా రచన కోసం శ్రీరామమూర్తి ప్రత్యేక చదువులేమీ చదవ లేదు. కానీ కొమ్ములు తిరిగిన పత్రికా రచయితలు కూడా ఆయన వద్దకు వచ్చి, పాఠాలు నేర్చేవారు. శ్రీరామమూర్తికి పత్రికా రచన స్వతహాగా అబ్బిన వ్యాసంగం. ఆయన వ్రాసే వార్తలు కూడా బద్దలు కొట్టినట్లు, ముల్లుగర్రతో పొడిచినట్లు, సుతిమెత్తగా కొట్టి నట్లు వుండేవి. చిన్న చిన్న పదాలలో, అతి సామాన్యులు మాట్లాడుకొనే పదాలతో వ్రాసేవాడు. పండితులు మెచ్చే వర్ణనలు, కవితాత్మక పద ప్రయోగాల జోలికి ఆయనెప్పుడూ పోలేదు. తాను చెప్పదలచుకొన్న అభిప్రాయాన్ని లేదా సమాచారాన్ని సూటిగా చెప్పేసే వాడు. ఆ శ్కెలి ఆ తర్వాత కాలంలో చాలామంది పత్రికా రచయితలు అనుసరించారు. ఒక పత్రికా సంపాదకుడిగా శ్రీరామమూర్తిలో చెప్పుకోదగిన లక్షణాలు నిర్భయం, నిజాయితీ, సిద్ధాంత నిబద్ధత. జమీన్‌రైతు సంపాదకుడిగా ఆయన ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నాడు. అందులో ప్రత్యేకంగా చెప్పదగింది - జై ఆంధ్ర ఉద్యమం. ఆ ఉద్యమ జ్వాలలు ఆంధ్ర ప్రాంతంలో అడుగడుగునా ఉవ్వెత్తున ఎగసిపడ్డాయి. రాష్ట్రం మొత్తంలో ఒక ఉద్విగ్న వాతావరణం నెలకొని వుండింది. పెద్ద పెద్ద పత్రికలు, ప్రధాన దినపత్రికలతో సహా ఆ ప్రభావానికి లోన్కెనాయి. తమకు ఇష్టం వున్నా లేకున్నా ఉద్యమానికి బాసటగా నిలవక తప్పలేదు. అన్ని పార్టీల నాయకులను ఉద్యమకారులు వీధులలో నిలేసి, బలవంతంగా జై ఆంధ్ర అనే నినాదం ఇప్పించేవారు. ఆ ఒత్తిడి జమీన్‌రైతు, (అలాగే నాటి దిన పత్రికలలో విశాలాంధ్ర మీద కూడా బలమైన స్థాయిలో ప్రసరించింది. శ్రీరామమూర్తి రాజీపడలేదు. రాష్ట్ర విభజన వల్ల ప్రజలకు నష్టం జరుగుతుందన్నది ఆయన అభిప్రాయం. అదే వ్రాసేవాడు పత్రికలోదానితోకోపగించుకొన్న ఉద్యమకారులు పలుమార్లు జమీన్‌రైతు కార్యాలయం మీద దాడులు చేశారు. ఒక పర్యాయం ఆఫీసులోకి వందల మంది చొరబడి, అచ్చులున్న కేసులను విరగొట్టి, అచ్చులన్నిటినీ కుప్పపోశారు. ఇక జమీన్‌రైతు పత్రిక శాశ్వతంగా మూతపడి పోతుంది అని గర్వంగా ప్రకటించారు - మేనకూరు గోపాలకృష్ణారెడ్డి, కెవిఆర్, రేబాల దమయంతి వంటి జై ఆంధ్ర ఉద్యమ నాయకులు. కానీ ఆ శుక్రవారం పత్రిక యధా ప్రకారం వెలువడింది. ఐదు రోజులపాటు తను నిద్ర పోకుండా, ఆఫీసు సిబ్బంది మొత్తాన్ని నిద్ర పోనివ్వకుండా, మద్రాసు నుంచి కొత్త అచ్చులు తెప్పించి, పత్రిక ఆగకుండా చూశారు. దానితో ఉద్యమకారుల కోపం మరింత పెరిగింది. మళ్లీ దాడులు చేశారు. అప్పట్లో గవర్నర్ సలహాదారుగా వుండిన హెచ్.సి.సరీన్ అనే ఉన్నతాధికారి, జమీన్‌రైతు పత్రికకు ప్రత్యేక భద్రత కల్పించాడు. దానితో ఆయన మీద భౌతిక దాడి చేయాలనే ప్రయత్నం చేశారు ఉద్యమకారులు. కానీ లెక్క చేయలేదు. ఆనం వెంకటరెడ్డి ఇంటి ముందు పోలీసు కాల్పులకు దారి తీసిన ఉద్రిక్త పరిస్థితి. ఆ వార్త కోసం వెళ్లిన జమీన్‌రైతు ప్రతినిధులను ఆందోళనకారులు చుట్టుముట్టి మట్టుబెట్టాలని చూశారు. ఆనాటి కలెక్టర్ దాన్ని గమనించి కాపాడాడు. ఇన్ని ఒత్తిళ్ల తర్వాత కూడా జమీన్‌రైతు తీరు మారలేదు. జై ఆంధ్ర ఉద్యమాన్ని వ్యతిరేకించడం మానలేదు. శ్రీరామమూర్తిలో భయం లేదనడానికి అదొక ఉదాహరణ. హింది వ్యతిరేక ఆందోళనలో కూడా అదే పరిస్థితి.

తాళ్లపాళెం, మద్దూరుపాడు హత్యల సమయంలో నెల్లూరు జిల్లాలో నక్సలైట్ల తాకిడి చాలా అధికంగా వుండేది. శ్రీరామమూర్తి గారు అజన్మాంతం, ఆర్ఎస్ఎస్ భావజాలానికి బద్ధ వ్యతిరేకి. నక్సల్కెట్ల హింసాకాండను పత్రికలోతీవ్రంగావిమర్శించాడు. ఆ విమర్శల స్థాయి పెరిగి, ఒక దశలో ఆయన్ను కూడా హత మార్చాలని నక్సల్కెట్లు. ముత్తుకూరు రోడ్డులో పొలాల మధ్య వున్న ఆయన ఇంటి మీద ఒకరోజు దాడి చేశారు. అయితే, ఆ సమయానికి ఆయన ఇంట్లో లేకపోవడంతో ప్రాణాలు దక్కాయి. ఆనాటి ఎస్పీ విజయరామారావు నెల రోజుల పాటు,రోడ్డు పక్కన వేప చెట్టు క్రింద,నులకమంచం వేసుకొని కాపలా కాశారు. ప్రాణహానికి వెరవలేదు నక్సల్స్ సిద్ధాంతాన్ని వ్యతిరేకించడం మానలేదు. శ్రీరామమూర్తిలోని సిద్ధాంత నిబద్ధత ఆ స్థాయిలో వుండేది. కమ్యూనిస్టు నేత జక్కా వెంకయ్య, జనసంఘ్ నేత వెంకయ్య నాయుడు వంటి వారితో ఆయనకు సిద్ధాంతపరమైన విరోధం తీవ్రస్థాయిలోనే వుండేది. కానీ వారితో స్నేహం మాత్రం కొనసాగేది. విధానాలను, వ్యక్తులను వేరు చేసి చూడగల హృదయ వైశాల్యం, ఒక పత్రిక రచయితకు వుండవలసిన సుగుణం. శ్రీరామమూర్తి లో ఉంది. జమీన్‌రైతు ఆరంభం నుంచి ఆర్థిక ఇక్కట్లు వెన్నంటే వున్నాయి. శ్రీరామమూర్తి పత్రిక నడిపిన దాదాపు 50 ఏళ్ల సమయం కూడా అదే ఆర్థికపరిస్థితి. జీతాలివ్వడానికి, తీసుకోవడానికి పత్రిక అకౌంట్‌లో చిల్లి గవ్వ వుండేది కాదు. జీతం లేకుండా ఇల్లు గడవడం కష్టం. ఆ ఆర్థిక బాధలు జీవితకాలం అనుభవించాడే తప్ప, ఏ రోజు కూడా పత్రిక పలుకుబడి ప్రయోగించి ఆర్థికంగా లాభపడాలని చూడలేదు. ఆయన జీవితంలో ఒక్కరిని కూడా ప్రకటన ఇమ్మని కానీ, చందా కట్టమని కోరలేదు. మంత్రులు, ముఖ్యమంత్రులు ఎంతోమంది ఆయన వద్దకు వచ్చి పోతుండే వారు. కానీ, ప్రభుత్వ ప్రకటనలను కోరక పోవడమే కాదు, ప్రభుత్వం ఇచ్చే ప్రకటనలను జమీన్‌రైతు ప్రచురించదనితిప్పిపంపేవారు. ప్రభుత్వం నుంచి లేదా వ్యక్తుల నుంచి లబ్ది పొందితే, వారికి సంబంధించిన వార్తలు వ్రాయవలసి వచ్చినప్పుడు మొగమాటం ఏర్పడుతుందనే సంకోచంతో జీవితకాలం నిజాయితీగా గడపడానికే ఇష్టపడ్డాడు తప్ప ఏ రోజు కూడా రాజీ పడలేదు. ఇన్వెస్టిగేటివ్ జర్నలిజం అని ఈ రోజులలో గొప్పగా చెప్పుకొంటున్న వారికి, యాభై ఏళ్ల క్రితం జరిగిన కళారాణి, చంద్రికా రాణి జంట హత్యల కేసు గురించితెలిసివుండకపోవచ్చు. ఆ దురంతంపై ఆ రోజులలో జమీన్‌రైతు ప్రచురించిన పరిశోధనాత్మక కథనాలు ప్రపంచం యావత్తు గుర్తింపు పొందాయి. ఇల్‌స్ట్రేటెడ్ వీక్లీ ఆఫ్ ఇండియా అనే ప్రసిద్ధ పత్రిక ఆ రోజులలో జమీన్‌రైతు మీద ఒక ప్రత్యేక సంచిక ప్రచురించింది. అమెరికాలోని న్యూయార్క్ టైమ్స్ కూడా జమీన్‌రైతు చేసిన వార్తా పరిశోధనను మెచ్చుకొన్నది. శ్రీరామమూర్తి పత్రికా జీవితంలో అదొక మధుర ఘట్టం. ఎన్టీఆర్ రాజకీయాలలోకిరాబోతున్నాడని తెలుగుదేశం పేరిట ఒక రాజకీయపార్టీపెట్టబోతున్నారనివార్తప్రచురించింది. జమీన్‌రైతుశ్రీరామమూర్తి లో ఇటువంటి సంఘటనలు ఎన్నో లెక్క లేదు. ఆయనకు వ్యవసాయం అన్నా, రైతులన్నా అమిత ప్రేమ. రైతుల సమస్యల మీద జమీన్‌రైతు ఎన్నో పోరాటాలు చేసింది. స్వర్గీయ ఎన్జీ రంగా, గౌతు లచ్చన్న, పెండేకంటి వెంకట సుబ్బయ్య, పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి వంటి జాతీయ, ప్రాంతీయ రైతు నాయకులతో ఆయనకు దగ్గరి సంబంధాలు వుండేవి. ఆచార్య రంగా మద్రాసు వెళ్లేటప్పుడల్ల నెల్లూరు రైల్వే స్టేషన్‌లో ఆగి, శ్రీరామమూర్తి ని పలుకరించి వెళ్లేవారు. జమీన్‌రైతు తప్ప మరొక పత్రికకు ఆయన వ్రాసే వాడు కాడు. ఆంధ్రజ్యోతి దినపత్రిక స్థాపన సమయంలో నార్ల వెంకటేశ్వరరావు నెల్లూరు వచ్చి, తమ పత్రికలో సహాయ సంపాదకుడిగా చేరమని కోరారు. కానీ, జమీన్‌రైతు పత్రిక ఆగకుండా నడపడం ఒక్కటే నా జీవిత లక్ష్యం, మరొక పత్రికలో పనిచేయడం వీలుకాదని చెప్పారు. ప్రభుత్వ ప్రకటనలే కాదు, ప్రభుత్వం ఇచ్చే అవార్డుల మీద కూడా ఆయనకు మోజు లేదు. ప్రథమ ప్రపంచ తెలుగు మహా సభలలో శ్రీరామమూర్తిని సన్మానించాలని అప్పటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు, విద్యామంత్రి మండలి కృష్ణారావు సంకల్పించారు. కానీ ఏ సన్మానమూ వద్దని శ్రీరామమూర్తితిరస్కరించారు. దానితో మండలి కృష్ణారావు పట్టుబట్టి, జలగం వెంగళరావును తనతో వెంటబెట్టుకొని వచ్చి, డికెడబ్ల్యు కాలేజీలో ఒక సభ పెట్టి రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఆయన్ను సన్మానించారు. ఇప్పటితరం పాత్రికేయులకు శ్రీరామమూర్తి వంటి వారు మార్గ దర్శకులు. ఆయన పత్రికా జీవితం ఒక పాఠం వంటిది. కొన్ని జర్నలిజం కళాశాలలో జమీన్‌రైతు పత్రిక మీద ప్రత్యేక బోధన వుంది. నెల్లూరు మాండలికాన్ని తన రచనలో విస్తృతంగా వాడేవారు శ్రీరామమూర్తి. చాలామంది ప్రసిద్ధ పాత్రికేయులు ఆ పోకడ అవలంభించాలని ఎన్నో ప్రయత్నాలు చేశారు కానీ, వీలుకాలేదు. శ్రీరామమూర్తి 1925 అక్టోబర్ 17తేది జన్మించారు. 1993 జూల్కై 19తేది మరణించారు.

టపాసుల విక్రయాల్లో నిబంధనలు పాటించాలి

విశాలాంధ్ర - పొదలకూరు : ప్రభుత్వ అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా టపాసులు అక్ర మంగా నిల్వ ఉంచినా, విక్రయించినా వారిపై పేలుడు పదార్థాల చట్టం, ఐపిసి సెక్షన్స్ ప్రకారం చర్యలు తీసుకుం టామని పొదలకూరు ఎస్ఐ షేక్ మహమ్మద్ హనీఫ్ హెచ్చరించారు. స్థానిక పోలీసు స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దీపావళి పండగను పురస్కరించుకొని బాణా సంచాను అనుమతి లేకుండా నిల్వ ఉంచిన, తయారు చేసిన, విక్ర యాలు జరిపిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసు కోవడం జరుగుతుందని పేర్కొన్నారు. తహసీల్దారు, ఫైర్ ఆఫీసర్, పోలీసు వారు తో కూడిన మండల కమిటీ పరిశీలిస్తారన్నారు. ఎలాంటి ప్రమాదాలకు తావులేకుండా, సరైన భద్రతా ప్రమాణాలు పాటిస్తూ పండుగను జరుపుకోవాలని

సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తప్పబోవని హెచ్చరించారు. ప్రభుత్వ అనుమతులు ఉన్నప్పటికీ ఎలాంటి జాగ్రత్తలు పాటించకుండా జనావాసాల మధ్యలో గోడాన్స్ ఏర్పాటుచేసి ప్రజా భద్రతను, ఆరోగ్యాన్ని దెబ్బతీసి, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చట్టప్రకారం చర్యలుతీసుకుంటామన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దేవాదాయశాఖ
శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానము
మూర్తింపేట (గ్రామం), గుడ్లూరు(మం), శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా
RC.No.P/COE/1169/2025 తేది:03-10-2025
శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానము, మూర్తింపేట గ్రామం, గుడ్లూరు మండలం, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా దేవస్థానమును CGF నిధులతో ఆలయ అభివృద్ధి పనులు, రీ ప్లాస్టరింగ్ చేయుటకు గాను ఈప్రోక్యూర్‌మెంట్ ద్వారా టెండర్లు పిలిచియున్నారు. ఆసక్తి కలిగినవారు ఈ క్రింది వెబ్‌సైట్ నందు టెండరు వివరములు చూడవచ్చును. వెబ్‌సైట్ అడ్రస్ "https//tender.ap.eprocurement.govt.in"
కార్యనిర్వహణాధికారి

మెదడు వ్యాధిగ్రస్తునికి డాక్టర్ ప్రణీత్ సాయం

విశాలాంధ్ర-ఆత్మకూరు : ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 13వ వార్డుకు చెందిన తేజేష్ అనే బాలుడు చిన్ననాటి నుంచే మెదడు సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా ఆ విషయం తెలుసుకున్న డాక్టర్ వింజం దోరసానమ్మ మెమోరియల్ ట్రస్టు అధినేత ప్రణీత్ చౌదరి,గత ఆరు నెలలుగా ప్రతినెలా తేజేష్‌కు అవసరమైన మందులను అందిస్తూ మానవతా సేవలో నిలుస్తున్నారు. ఆ కార్యక్రమంలో భాగంగా ఆయన స్వయంగా తేజేష్ కి మూడు నెలలకు సరిపడిన మందులను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రణీత్ మాట్లాడుతూ సీజర్ సింద్రోమ్ విత్ ఎన్సిఫలోపతి కారణంగా మెదడు అభివృద్ధి నెమ్మదిగా జరిగి మూర్ఛ వంటి సమస్యలు వస్తాయని, దీనికి శాశ్వత చికిత్స లేకపోయినా, నిరంతర మందుల ద్వారా ఈ వ్యాధి ని అరికట్టవచ్చు అని ఆయన అన్నారు .మనిషి సేవే మాధవ సేవ పేదల ఆరోగ్య రక్షణే మా ట్రస్టు లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకట సందీప్ డాక్టర్ కుమార్, తోడేటి అశోక్, కొప్పోలు వెంకటేశ్వర్లు,మహేష్ పాల్గొనడం పాల్గొన్నారు.

మోదీతోనే దేశాభివృద్ధి : ఏఎంసి డైరెక్టర్ బోలా శీను

విశాలాంధ్ర -మనుబోలు : దేశ ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ తోనే దేశ అభివృద్ధి సాధ్యమని సర్వేపల్లి నియోజకవర్గం ఏ ఎంసి డైరెక్టర్ బోలా శీను తెలిపారు. గురువారం విశాలాంధ్ర ప్రతినిధితో మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఏ ప్రధాని చేయని అభివృద్ధి నరేంద్ర మోదీ చేశారు. బీజేపీ అభ్యర్థి డబ్బు ఇవ్వకపోయిన గెలిచే పరిస్థితి లేకపోయినా ఒక భారతియుడిగా బీజేపీ కే ఓట్ వెయ్యండి. యువత తలుచుకుంటే ఏదైనా సాధ్యమే అనేది చరిత్ర చెబుతున్న బలమైన సత్యం. మీతో మీ రాబోయే భావితరాలకు మెరుగైన మంచి ఆరోగ్యకరమైన ఆనందకరమైన సమాజాన్ని సృష్టించేందుకు మీవంతు బాధ్యతగా భావించి కృషి చేయండి. ఇకనుంచి జరగబోయే వార్డు మెంబర్ ఎన్నికల నుంచి ప్రతీ ఎన్నికల్లోనూ భారతీయ జనతాపార్టీ గెలుపుకోసం కృషి చేద్దాం అన్నారు. ఇతర పార్టీలు డబ్బుతో నడుస్తాయి కాని బీజేపీ లాంటి సిద్ధాంతాలు గల పార్టీ వీటికి భిన్నంగా ఉంటుంది. ఒక మనిషి బీజేపీ పార్టీకి రావడమే గొప్ప పని. అలాంటిది అన్ని పార్టీలల డబ్బు ఆశించడం మనకి సబబు కాదు. బీజేపీలో ఉండటమే ఒక మంచిపని దేశసేవగా భావిస్తారు. బీజేపీ నుంచి నిలబడటమే గొప్ప పనిగా భావించండి.

ఎక్సైజ్ సురక్ష యాప్‌తో అక్రమ మద్యంకు చెక్ :ఎక్సైజ్ ఎస్ఐ రేవతి

విశాలాంధ్ర - ఉలవపాడు : మద్యం దుకాణాలు, బార్లు రెస్టారెం ట్లలో కొనుగోలు చేసే మద్యం సురక్షితమైనదో కాదు తెలుసుకు నేందుకు రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అందుబాటులో తీసుకొచ్చిన ఎక్సైజ్ సురక్ష యాప్ అక్రమ మద్యమును వెంటనే గుర్తుపట్టవచ్చని ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ రేవతి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అక్రమ మద్యం నకిలీ మద్యం ను నివారించేందుకు ఏర్పాటుచేసిన ఎక్సైజ్ సురక్ష యాప్ తో మద్యం బాటిల్ పై ఉన్న మూతపైన స్కాన్ చేస్తే పూర్తి వివరాల అందుబాటులోకి వస్తాయని అలా రాని బాటిల్ను నకిలీ మద్యంగా పరిగణిస్తారని ఆమె తెలిపారు అదే విధంగా ఉలవపాడులోని రాజశేఖర్ రెడ్డి విగ్రహం దగ్గర సమీపంలో ఉన్న మద్యం దుకాణ పరిసర ప్రాంతాలలో ఓపెన్ డ్రింకింగ్ జరుగుతున్న పరిస్థితిని గమనించి ఇలాంటి పరిస్థితి అరికట్టాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ వెంట కానిస్టేబుల్ సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

స్త్రీతోనే శక్తి వంతమైన కుటుంబం

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : స్త్రీ తోనే శక్తివంతమైన కుటుంబం సాధ్యమవుతుందని అంగన్వాడీ సూపర్వైజర్ సునీత అన్నారు. గురువారం ఎనిమిదవ రాష్ట్రీయ పోషణ మాసోత్సవాళ్ళ ముగింపు కార్యక్రమం కందుకూరు ప్రాజెక్టు వలేటివారిపాలెం టు సెక్టార్ లో సిడిపిఓ కే ఉషారాణి సూచనల మేరకు బడేవారి పాలెం అంగన్వాడి సెంటర్ లో అంగన్వాడీ సూపర్వైజర్ సునీత ఆధ్వర్యంలో పౌష్టికాహార మాస ఉత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ సునీత మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన మహిళ శక్తివంతమైన కుటుంబానికి బలమైన పునాది అనే థీమ్ తో బాల్యం నుండి వృద్ధుల వరకు ఊబకాయం నివారణకు ఉప్పు చక్కెర నూనె వినియోగం తగ్గించాలని అన్నారు. ఎంఎల్ హెచ్ పీ జి అనూష , స్కూల్ టీచర్ శాంతి మాట్లాడుతూ పిల్లలకి సెల్ఫోన్ల వాడకం తగ్గించాలని శారీరక వ్యాయామం ఆటలకు ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సునీత, ఎం ఎల్ హెచ్ పి అనూష, స్కూల్ టీచర్ శాంతి, అంగన్వాడి వర్కర్స్ మనోహర్ రమా, రాధ, భారతి, ఆశలు అంగన్వాడి హెల్పర్ వరలక్ష్మి గ్రామస్తులు పాల్గొన్నారు.

భోజన కార్మికుల సమస్యలు పరిష్కారించాలి

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం: మధ్యాహ్న భోజనం కార్మికుల సమస్యల పరిష్కరించాలని గురువారం ఎ పి మధ్యాహ్నం భోజనం పథకం కార్మికుల సంఘం ఆధ్వర్యంలో ఎంఈఓ కార్యాలయం ముందు నిరసన నిర్వహించి అనంతరం ఎంఈఓ దిలీప్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి చల్లకొలుసు మల్లికార్జున రావు మాట్లాడుతూ కార్మికులకు జులై, ఆగస్టు నెలలకు సంబంధించి వేతన బకాయిలు, బిల్లులు చెల్లించలేదన్నారు. భోజన నిర్వవాహకుల ఖాతాలలో జమైనట్లు మెసేజ్లు పంపేరే కానీ వారి ఖాతాలకు డబ్బులు జమ కాలేదు. అప్పులు చేసి ప్రతినెల పిల్లలకు వండి పెడుతున్నామని తామిద్దరం పేదవారని వెంటనే తమ ఖాతాలకు వేతన బాకాయిలు చేల్లించాలన్నారు. సివిల్ సప్లై అధికారులు పిల్లలకు వండి పెట్టే బియ్యం నేరుగా పాఠశాలలకు పంపాలన్నారు. క్లస్టర్ తాము బియ్యం తెచ్చుటకు తమకు రవాణా చార్జీలు 200 రూపాయలు పడుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. ఆయాలకు, భోజనం కార్మికులకు జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు.సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ప్రకారం 26,000 ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేసారు. ప్రతినెల 5వ తేదీ లోపల వేతనాలు, బిల్లులు చెల్లించాలన్నారు. గ్యాస్ పిల్లలకు వంట వండి పెట్టేందుకు ప్రభుత్వం వారే సప్లై చేయాలి అన్నారు. ప్రతి నెల క్రమం తప్పకుండా ఎంఈఓ సమావేశాన్ని నిర్వహించాలని, క్రీడా ఉత్సవాలు, పేరెంట్స్ మీటింగ్ లకు తాము వండి పెట్టిన భోజనానికి బిల్లులు చెల్లించడం లేదని ఇవన్నీ కూడా చెల్లించాలి అన్నారు. ఈకార్యక్రమంలో అన్నపూర్ణమ్మ, గాయత్రి, సునీత,దిల్షాద్, సుజాత, విజయ ఆయాలు రమణమ్మ, ఆశ్రమం తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంలో జిల్లాకు 7వ స్థానం

విశాలాంధ్ర-ముత్తుకూరు : పారిశుద్ధ్య పనులు చేయడంలో రాష్ట్రంలో నెల్లూరు జిల్లా ఏడవ స్థానంలో ఉందని జిల్లా పరిషత్ సీఈవో మోహన్ రావుతెలిపారు. గురువారం మండలంలో జరుగుతున్న వారిది పనులను పరిశీలించేందుకు ఆకస్మికంగా ఆయన మండలంలోని పాటూరు వారి కండ్రిగ పంచాయతీలో జరుగుతున్న పారిశుద్ధ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు జిల్లా పరిషత్ సీఈవో నుండి కింది స్థాయిలో ఉండే పంచాయతీ సెక్రటరీ వరకు పారిశుద్ధ్య పనులను పరిశీలించాల్సిన అవసరం ఉంద న్నారు. అందులో భాగంగా పాటలు వారి కండ్రిగ కుతాను రావడం జరిగిందన్నారు. ఏ పని అయినా ప్రజల భాగస్వామ్యంతోనే జరగాల్సి ఉంటుందన్నారు. ప్రజల సహకరిస్తేనే పనులు సక్రమంగా జరుగుతాయి అన్నారు పారిశుద్ధ్య పనులలో జిల్లా 68.5% సాధించి రాష్ట్రంలో ఏడవ స్థానంలో ఉందన్నారు. ప్రజలు తడి చెత్త పొడి చెత్త ను వేరువేరుగా వేయడం వల్ల పారిశుధ్య పనులు చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. అలాగే వాటర్ వర్గానికి లోని షడ్ను కూడా పరిశీలించడం జరిగిందన్నారు. ప్రజల్లోకి వెళ్లి ప్రతిరోజు లేదా రెండు రోజులకు ఒకసారి పారిశుద్ధ కార్మికులు పనులు చేస్తున్నారా లేదా, మీ ఇళ్ల వద్ద నన్ను చెప్పను సేకరిస్తున్నారా లేదా అనే విషయాలను కూడా అడిగి తెలుసుకోవడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగమణి, ఈవో పీఆర్డి హేమంత్ కుమార్, పంచాయతీ కార్యదర్శి సాయి తదితరులు పాల్గొన్నారు.

జీవ రసాయన ఎరువులపై అవగాహన అవసరం

విశాలాంధ్ర -నెల్లూరు : జీవ రసాయన ఎరువులపై ప్రతి రైతుకు అవగాహన అవసరమని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, ఎస్ ఎం సెహగల్ ఫౌండేషన్ ల ఆధ్వర్యంలో మల్లూరు గ్రామంలో జీవ రసాయన ఎరువుల తయారీ, వాడకంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగాసెహగల్ ఫౌండేషన్ గ్రామ సమృద్ధి ప్రాజెక్ట్ లో భాగంగా సమన్వయం పై ఫౌండేషన్ కోఆర్డినేటర్ విజయ్ తెలియజేశారు. విజయ్ మాట్లాడుతూ సెహగల్ ఫౌండే షన్ చేస్తున్న కార్యక్రమాలు గురించి క్షుణ్ణంగా వివరించారు ఇక్కడ ఎస్ ఎం. సెహగల్ ఫౌండేషన్ రైతుల అభివృద్ధికి కార్యక్రమాలు పలు నిర్వహించబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమాలను గ్రామ రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కృషి విజ్ఞాన కేంద్రంశాస్త్రవేత్తలు అయిన కిరణ్ కుమార్ రెడ్డి, లోకేష్ మాట్లాడుతూ జీవ రసాయన ఎరువులు గురించి వాటి వినియోగం లాభాలు గురించి రైతులకు పూర్తిగా వివరించారు. కృషి విజ్ఞాన కేంద్రంలో రైతులకు ఉండే సదుపాయాలు గురించి ప్రభుత్వ పథకాలు గురించి వివరించారు. వ్యవసాయానికి సంబంధించి ఎటువంటి సమస్యలు అవగాహన కావాలన్నా కృషి విజ్ఞాన కేంద్రంలో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎం. సెహగల్ ఫౌండేషన్ నిర్వాహకులు విజయ్, శివానంద్, సునీల్, రవితేజ, మల్లూరు టిడిపి నాయకులు రాంబాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా జెమ్స్ స్కూల్ కరస్పాండెంట్ మునీంద్ర రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర -రాపూరు: రాపూరు లోని జెమ్స్ స్కూల్ కరస్పాండెంట్ మునీంద్ర రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జెమ్స్ స్కూల్ కుటుంబ సభ్యులందరూ కలిసి ఎంతో ఉత్సాహంగా జరిపారు.

వేడుకలో ప్రధాన ఆకర్షణగా 50 కేజీల భారీ కేక్ కట్ చేశారు. స్కూల్ టీచర్లు, విద్యార్థులు, తల్లిదం డ్రులు, స్థానిక ప్రజలు, స్నేహితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అందరూ కలిసి మునీంద్ర రెడ్డి పూలమాలలు వేసి, శుభాకాంక్షలు తెలిపారు. గ్రామీణ విద్యా అభివృద్ధి పట్ల ఆయన చూపు తున్న కృషిని ప్రశంసిస్తూ, ఆయన గ్రామీణ ప్రాం తాల్లో విద్యా వెలుగు ను విరజిమ్ముతున్న దార్శనిక విద్యావేత్త అని అభివర్ణించి శుభా కాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాపూరు సాయి బాబా దేవస్థానం లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఆదర్శ పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ

విశాలాంధ్ర-ఉదయగిరి : స్థానిక బీసీ కాలనీ మండల పరిషత్ ఆదర్శ పాఠశాలను మండల విద్యాధికారి తోట శ్రీనివాసులుగురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల విద్యార్థుల అభ్యసన పఠన సామర్థ్యాలను పరిశీలిస్తూ సులభంగా గణితం నేర్చుకోవడం ఎలా అనే దానిపై స్వయంగా విద్యార్థులకు గణిత విషయ బోధన చేశారు. తదుపరి విద్యార్థుల అసెస్మెంట్ బుక్లెట్స్‌ను పరిశీలిస్తూ త్వరితగతిన విద్యార్థుల అసెస్మెంట్ బుక్ లెట్స్ కరెక్షన్ చేసి వీలైనంత త్వరగా మార్కులు ఆన్లైన్లో నమోదు చేయవలెనని ఉపాధ్యాయులకు ప్రధానోపాధ్యాయులకు తెలియ జేశారు. పాఠశాల ముగిసిన తరువాత విద్యార్థిని విద్యార్థులు క్రమశిక్షణగా ఇంటికి వెళ్లే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు తర్ఫీదు ఇవ్వవలెనని తెలియజేశారు. వర్క్ బుక్స్ నోట్ బుక్స్ ఎప్పటికప్పుడు కరెక్షన్ చేస్తూ తప్పుగా రాసిన విద్యార్థుల పట్ల ప్రత్యేక దృష్టి వహించి ప్రత్యేక తరగతులు నిర్వహిం చాలని సూచించారు. మొదటిగా పాఠశాల ఉపాధ్యాయులతో స్టాక్ మీటింగ్ నిర్వహించి పాఠశాలల్లోని రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఎం నవ్య ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో ప్రత్యేక అభిషేక పూజలు

విశాలాంధ్ర-మనుబోలు: కోదండరాంపురం పిడూరు రోడ్డులోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో గురువారం స్వామికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు శశి కుమార్ శర్మ పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. భారీ అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్ర మానికి ఉభయ దాతలుగా కుడుముల రాఘవులు ,విజయమ్మ వారి కుమారుడు రాజశేఖర్ గౌడ్ భార్య దీప్తి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ పూజలలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

వీధి దీపాలు వెలిగించండి

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు మండలం మనుబోలు గ్రామపంచాయతీ యాచవరం గ్రామంలో గత 20 రోజులుగా వీధి దీపాలు వెగడం లేదు గ్రామస్తులు గ్రామపంచాయతీ సర్పంచ్, అధికారులకు తెలియజేసిన వారి నుండి ఈ యొక్క సమస్యపై ఎటువంటి పరిష్కారం లేదు కావున మనుబోలు మండల్ అధికారులు మరియు నాయకులు, మీడియా మిత్రులు సమస్యను పరిశీలించి పరిష్కారం చూపవలసిందిగా కోరారు.

ఊబకాయంతో ప్రమాదకరం :ఐసిడిఎస్ సూపర్వైజర్ అమ్మనమ్మ

విశాలాంధ్ర-ముత్తుకూరు: ఊబకాయం వల్ల అనేక ఇబ్బందులు ఎదురవుతా యని దాని రాకుండా చేసుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందని ఐసిడిఎస్ సూపర్వైజర్ అమ్మనమ్మ తెలిపారు. గురువారం మండలంలోని కృష్ణపట్నం పంచాయతీ పరిధిలోని ఆర్కాట్ పాలెం అంగన్వాడి కేంద్రంలో పోశం మహా కార్యక్రమా నిర్వహించామన్నారు. ఊబకాయం కారణంగా శరీరంలో అధిక మొత్తంలో పువ్వులు చేరుకుని పోవడం జరుగుతుందన్నారు. అందువల్ల బరువు పెరగడమే కాక, గుండె సంబంధిత వ్యాధులు కూడా వచ్చే అవకాశం ఉందన్నారు. అలాగే మధుమేహం, రక్తపోటు మొదలైనటువంటివి వచ్చే ప్రమాదం ఉందన్నారు. ఎక్కువగా క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, అధిక గువులు లేనటువంటి ఆహారాన్ని తీసుకోవడం, ప్రధానంగా బయట ఆహారాన్ని తీసుకోవడం ప్రమాదకరమన్నారు. ఈ కార్యక్రమంలో అంగనవాడి వర్కర్లు, గ్రామస్తులు మహిళలు గర్భవతులు పాల్గొన్నారు.

18వ తేదీన ఆత్మకూరుకు మంత్రి ఆనం రాక

విశాలాంధ్ర-ఆత్మకూరు : ఈనెల 18వ తేదీన ఆత్మకూరుకు మంత్రి ఆనం రానున్నారు. వెంకట్రావుపల్లి సమీపంలో ఉదయం 10 గంటలకు స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ఆంజనేయ స్వామి గుడి ప్రక్కన రెసిడెన్షియల్ స్కూల్ వెనుక గల డంప్ యార్డు పరిశీలన చేస్తారు. అనంతరం ప్రభుత్వం పేద,మధ్య తరగతి ప్రజలకు అందించిన జీఎస్టీ వెసులుబాటు కానుక అందించిన ప్రధాని నరేంద్రమోడీ కృతజ్ఞతగా నెల్లూరు పాలెం సెంటర్ నుండి మున్సిపల్ బస్టాండ్ సెంటర్ వరకు వివిధ వర్గాల ప్రజలు నిర్వహిస్తున్న ర్యాలీ నిర్వహిస్తారు. మున్సిపల్ బస్టాండ్ సెంటర్‌లో నిర్వహించే సభలో111 మంది లబ్ధిదారుల కుటుం బాలకు రూ. 85.50 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధిని అందజేస్తారు. 125 మంది మున్సిపల్ వర్కర్లకు 6 లక్షలు వెచ్చించి అందిస్తున్న 2 జతల వస్త్రాలు తదితర సామాగ్రి గల కిట్లు పంపిణీలో పాల్గొంటారు.అనంతరం సూర్య ఘర్ పథకం ద్వారా మంజూరు చేసిన సోలార్ యూనిట్ల ప్రత్యక్ష పరిశీలన, పర్యావరణ సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహి స్తారు. ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గ పరిధిలోని తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి నేతలతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు,అధికార ప్రతినిధులు, ప్రతినిధులు,స్తానిక నాయకులు,మహిళా గ్రూపులు,వ్యాపార, వాణిజ్య వర్గాలు పాల్గొని విజయవంతం చేయాలని అధికారులు కోరారు.

తాటిపర్తి గిరిజన మృతురాలి కుటుంబానికి శ్రీలేఖ భరోసా..

విశాలాంధ్ర - పొదలకూరు : పొదలకూరు మండలం తాటిపర్తి గ్రామంలో ఎస్టి మహిళ అనుమానాస్పద మృతి జరగడంతో దాన్ని రేప్, మర్డర్ గా నీలం సొసైటీ అధ్యక్షురాలు శ్రీలేఖ ఆరోపించారు. దానిపై గతంలో కుటుంబ సభ్యులతో పాటు జిల్లా కలెక్టర్ కి కేసు పూర్వాపరాల గురించి మాట్లాడానన్నారు. అదేవిధంగా మృతురాలి కుమార్తెలను ప్రొటెక్ట్ చేస్తూ వారికి చదువు చెప్పించమని కోరినట్లు పేర్కొన్నారు.దానికి కలెక్టర్ చిల్డ్రన్స్ వెల్ఫేర్ కమిషన్కు సిఫారసు చేశారని చెప్పారు.గురువారం ఆమె మృతురాలి కుటుంబ సభ్యులతో కలిసి చిల్డ్రన్ వెల్ఫేర్ కమిషన్ కార్యాలయంకు కుటుంబ సభ్యులను తీసుకుని వెళ్లారు.ఆ ఇద్దరి ఆడపిల్లల సౌకర్యాలు ఏ విధంగా వారు ఇక్కడ ఉంటారు, అక్కడి అధికారులను తెలుసుకొని కుటుంబానికి భరోసా కలిగించారు.ఇక మృతురాలు ఏవిధంగా మృతి చెందిందో తేల్చాల్సిన బాధ్యత పోలీసులదేనని ఆమె మృతురాలి కుటుంబ సభ్యులకు తెలిపింది.కలెక్టర్ ను కలిసి కాంపెన్సేషన్ కూడా ఆ కుటుంబానికి వచ్చేలా చేస్తామని వారికి ధైర్యం చెప్పారు. పోలీసులు కూడా త్వరితగతిన ఈ కేసుని విచారించి పూర్తిగా విషయాన్ని మృతురాలి బంధువులకు తెలియజేయాలని ఆమె కోరారు.

విద్యారంగ సమస్యలు పరిష్కారానికై బస్సు జాత

- -రూ.6400 కోట్ల బకాయిలు విడుదల చేయాలి
- -పిపిపి విధానాన్ని విరమించుకోవాలి
- -హాస్టల్‌లో మౌలిక వసతులు కల్పించాలి
- -గోడ పత్రికలు విడుదల
- -ఏఐఎస్ఎఫ్ నేత షేక్ మస్తాన్ షరీఫ్

విశాలాంధ్ర- నెల్లూరు: రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఇచ్చాపురం నుంచి హిందూపురం వరకు అక్టోబర్ 22 నుంచి నవంబర్ 12 వరకు జరుగుతున్న బస్సు జాత జయప్రదం చేయాలని గురువారం రామకోటయ్య భవన్ నందు గోడ పత్రికలు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మస్తాన్ షరీఫ్ మాట్లాడుతూ విద్యారంగ సంస్థల పరిష్కారానికి రాష్ట్రవ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఇచ్చాపురం నుంచి హిందూపురం వరకు జరుగుతున్న బస్సు జాతకు విద్యార్థుల్లోకం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో పిపిపి విధానాన్ని ప్రైవేటీకరణ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు ప్రకాశం జిల్లా మార్కాపురంలో ఉన్న మెడికల్ కళాశాలను పిపిపి లోభాగంగాప్రైవేటీకరణ చేయడానికి తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ చదువుకున్న విద్యార్థులకు పెండింగ్లో ఉన్నఫీజురీయింబర్స్మెంట్ బకాయిలు 6400 కోట్లు విడుదల చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యను కాపాడాలి మూసి వేయబడ్డ పాఠశాలలను పున ప్రారంభించాలని తెలిపారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల దోపిడీ అరికట్టి ఫీజు నియంత్రణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కోరారు. పేద విద్యార్థులకు ఉన్నత చదువుకున్న దూరం చేసే జీవో నెంబర్ 77 రద్దు చేయాలన్నారు.. రాష్ట్రవ్యాప్తంగా విశ్వవిద్యాలయంలో ఖాళీగా ఉన్న 3480 ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేయాలన్నారు ప్రభుత్వ బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ హాస్టల్‌లో మౌలిక వసతులు కల్పించి పెరిగిన ధరలకు అనుగుణంగా మేస్ చార్జీలు కాస్మోద్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రతి మండలంలో జూనియర్ కళాశాల నియోజకవర్గంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలన్నారు ప్రభుత్వ జూనియర్ డిగ్రీ విశ్వవిద్యాలయంలో విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాలని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న బస్సు జాతాలో భాగంగా నవంబర్ 3వ తేదీన నెల్లూరు పట్టణంలోకి రావడం జరుగుతుంది. విద్యార్థులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి శివం వర్మ, నాయకులు సోహిల్, అబ్దుల్ వికాస్ తదితరులు పాల్గొన్నారు.

అనుమంతులు లేకుండా భాణసంచా విక్రయిస్తే చర్యలు :ఎస్ఐ. ఎం నారాయణ

విశాలాంధ్ర-లింగసముద్రం : ప్రభుత్వ అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా టపాకాయలు విక్రయిస్తే చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని లింగసముద్రం ఎస్ ఐ. ఎం నారాయణ హెచ్చరించారు. విశాలాంధ్ర విలేకరి తో ఆయన మాట్లాడుతూ దీపావళి పండుగ నేపథ్యంలో లింగసముద్రం మండలంలో ఎక్కడైనా అనుమతులు లేకుండా ఇంటి వద్ద కానీ దుకాణా షాపుల్లో గాని ఫైర్ క్రాకర్స్ నిల్వ ఉంచినా లేదా విక్రయించినా కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా దుకాణాలు ఏర్పాటు చేసి బాణసంచాలు విక్రయిస్తే అటువంటి వారి పైన చట్టం ప్రకారంతగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మండలంలో ఎవరైనా అక్రమంగా టపాసులు విక్రయిస్తే వెంటనే 112 లేదా పోలీస్ స్టేషన్ కు సమాచారం చేరవేయాలని అన్నారు. సమాచారం చేరవేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఆయన తెలిపారు. దీపావళి పండుగ రోజు టపాసులు కాల్చే సమయంలో పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ఎస్ ఐ ఎం నారాయణ మండల ప్రజలకు ముందస్తుగా దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

వర్షాల తీవ్రతకు ప్రమాదకరంగా మారిన రోడ్లు

విశాలాంధ్ర-లింగసముద్రం : లింగసముద్రం మండలం మొగిలిచర్ల గ్రామంలో సిద్ధి పొందిన శ్రీ దత్తాత్రేయ స్వామి వారి మందిరం నకు వెళ్లే దారిలో వర్షాలు పడి రోడ్లు ఎంతో ప్రమాదకరంగా మారిపోయాయి. అంతేకాకుండా బండిమీద వెళ్లే భక్తులు మరియు గ్రామంలో నివసించే జనాభా కూడా ఎంతో ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా అదే బురదలో నుంచి చిన్నపిల్లలు నడుచుకుంటూ వెళ్ళాలి అక్కడే ఆది ఆంధ్ర పాలెం స్కూల్ స్కూల్ ఉంది, అందులో చిన్నపిల్లలు చదువుకుంటున్నారు అందరూ ఆ బురదలో నుంచి నడుచుకుని వెళ్లి దాని వలన అనారోగ్యాల బారిన పడుతున్నారు ఇన్ని రాజకీయాలు మారిన ఇక్కడ పారిశుద్ధ్య పరిస్థితులు మాత్రం మారడం లేదు. ఎన్ని అర్జీలు ఇచ్చినా ఎంత మంది నాయకులు చెప్పినా ఎవరు పట్టించుకోవడం లేదు ఇప్పటికైనా చిన్న పిల్లలను దృష్టిలో పెట్టుకొని అధికారులు త్వరగా స్పందిస్తారు అని ప్రజల అభిప్రాయపడుతున్నారు. అధికారులు స్పందించి ఈ గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని గ్రామప్రజలు కోరుతున్నారు. కూటమి ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర కొరకు ఎన్నెన్నో పథకాలను ప్రవేశపెడుతున్నారు కానీ గ్రామాలలో ఎక్కడ కనిపించడం లేదు ఈ వర్షాకాలంలో దోమల బెడద ఎక్కువగా ఉండడం వలన విషజ్వరాలు బారిన పడి చాలామంది అనారోగ్యాలకి గురి అయ్యి హాస్పిటల్ దారిపట్టారు ఇప్పటికైనా సమస్యలను పరిష్కరించాలని ప్రజలు వాపోతున్నారు.

పడకేసిన పారిశుధ్యం.. పట్టించుకోని యంత్రాంగం



విశాలాంధ్ర -కలువాయి : మండల కేంద్రమైన కలువాయి లో పడకేసిన పారిశుధ్యం ఒకపక్క రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర గా ఉండాలంటున్నా దానికి విభిన్నంగా,మేజర్ పంచాయతీ అయినా కలువాయి లేకుండా పోయింది, పంచాయతీ అధికారులు పట్టి పట్టినట్లు వ్యవహరిస్తున్నారు. కనకమహల్ సెంటర్, జడ్పీ హై స్కూల్, బస్టాండ్ సెంటర్, పాండురంగ స్వామి గుడి వెనుక, బస్టాండ్ సెంటర్ నుండి అరుంధతి వాడ, హరిజనవాడికి వెళ్లే ప్రధాన వీధుల్లో ఎక్కడ చెత్త అక్కడే ఆగిపోయింది. ప్రతిరోజు ప్రతి వీధికి వచ్చి చెత్త సేకరణ చేయాల్సిగా ఉండగా వారికి బుద్ధి పుట్టినప్పుడు వచ్చి చెత్త సేకరణ చేస్తున్నారు. ముఖ్యంగా కనకమహల్ వీధిలో చిన్న పాటి వర్షాలుకు రోడ్లపై నీరు నిలవడంతో వాహనదారులు, స్కూల్ కి వెళ్లే విద్యార్థులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

కందుకూరు ఆర్టీవో టీ వి.యన్ లక్ష్మీ ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్"

విశాలాంధ్ర-కందుకూరు: ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు కందుకూరు ఆర్టీవో టీ వీ ఎన్ లక్ష్మి ఆధ్వర్యంలో ,సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమం కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయము నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకు వివిధ రకాల వాహనములతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలోముఖ్య అతిథి గా కందుకూరు సబ్ కలెక్టర్ దామెర హిమవంశీ మాట్లాడుతూ ఇప్పటివరకు 4 జిఎస్టి శ్లాబులు ఉండగా వాటిని 2 శ్లాబులను కేంద్ర ప్రభుత్వం వారు రద్దు చేయడం జరిగినదని అందులో భాగంగా రాష్ట్రంలో "సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్" ఇంటింటికి జీఎస్టీ 2.0 ఫలాలు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం వారు ప్రతి వాహనమును బట్టి మునుపటి జిఎస్టి మీద వాహన కొనుగోలుపై జీఎస్టీ 7% నుంచి 10% వరకు తగ్గించుట జరిగినదని తెలియచేశారు. ఈ యొక్క కార్యక్రమంలో భాగంగా కందుకూరు ప్రాంతీయ రవాణా శాఖ అధికారి టీవీయన్ లక్ష్మి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వారు ఈ యొక్క జీఎస్టీ 2.0 విధానాన్ని తీసుకురావడం వలన ముఖ్యంగా వాహనములతో పాటు వ్యవసాయరంగం, చేనేత ఉత్పత్తులు, విద్యారంగం, వాహన ఇన్సూరెన్స్, ఎలక్ట్రానిక్స్ సంబంధించిన వస్తువులపై జిఎస్టి తగ్గించడం అనేది ముఖ్యముగా మధ్యతరగతి కుటుంబాలకు సంతోకరమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా సి.హెచ్.వి బాలసుబ్రమణ్యం, డిఎస్పీ మాట్లాడుతూ సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ సంస్కరణలను కేంద్ర ప్రభుత్వం వారు తీసుకురావడం అనేది చాలా సంతోషకరమన్నారు.జీఎస్టీ విధానం వలన చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు అలాగే రవాణా పర్యాటక రంగాలకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంవిఐ జె.అనిల్ కుమార్, సిఐ యస్. కె అన్వర్ భాష , జీఎస్టీ డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ యానాది, కందుకూరు టీడీపీ పట్టణ అధ్యక్షులు దామ మల్లేశ్వరరావు, నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ శజి హరిబాబు పాల్గొన్నారు.

ముగిసిన 8వ రాష్ట్రయ పోషణ్ మహా



విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : వెంకటాచలం సమగ్ర శిశు సంక్షేమ శాఖ కార్యాలయం లో 8వ రాష్ట్ర పోషణ మహా కార్యక్రమాలు గురువారం సిడిపిఓ విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 224 అంగన్వాడీ కేంద్రాలలోని జరిపిన అవగాహన కార్యక్రమాలను ప్రతిరోజు వారి వారి పరిధిలోని గర్భవతులు, బాలింతలు ,0 నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు పోషణ ఆహారం, వ్యక్తిగత పరిశుభ్రత,బరువు ఎత్తులు సక్రమంగా అనగా వయసు తగ్గట్టుగా ఉండేలాగా, ప్రతి లబ్ధిదారులునికి పోషణ ఆహారం అందేలా చూసు కోవాలని తెలిపారు.అనంతరం కృషి విజ్ఞాన కేంద్రం రీసర్చ్ అసోసియేటర్ సుజాత పోషకాహారం పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సి డి పి ఓ విజయలక్ష్మి, సూపర్వైజర్లు: ఆదినారాయణమ్మ, జ్యోతిలక్ష్మి ,పద్మజ, సీతాలక్ష్మి, నాగలక్ష్మి, బి. పద్మ, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొని విజయవంతంగా నిర్వహించారు.